www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 30 నవంబర్ 2022 5 కాకినాడ

ధాన్యం సంచుల కొరత వాస్తవమే..

ప్రజాశక్తి - కాజులూరు

రైతులకు సరిపడా ధాన్యం సంచులు లేకపోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాల్లో 40 కేజీలు సంచులు మాత్రమే ఉన్నాయని వీటిల్లో ధాన్యం పట్టడానికి కూలీలు నిరాకరిస్తున్నారని పలువురు రైతులు తెలిపారు. ధాన్యం సంచులు లేకపోవడంపై మండల వ్యవసాయ అధికారి అశోక్‌ను వివరణ కోరగా సంచుల కొరత వాస్తవమే అని రైసు మిల్లర్లు మిల్లింగ్ ప్రారంభించకపోవడంతో వెళ్లిన ధాన్యం బస్తాలు సరిపడా సంచులు ఇవ్వక పోవడంతో ఏర్పడిందన్నారు. మండలంలో ఇప్పటివరకు 60 వేల సంచులు ఇచ్చామని, 50 వేల క్వింటాల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం సంచులు కోసం జిల్లా సివిల్ సప్లయి అధికారులకు సరఫరా చేయమని నివేదిక పంపామన్నారు. రెండు రోజుల్లో 20వేల సంచులు రానున్నట్లు ఆయన తెలిపారు.

నండూరి ప్రసాదరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

బహుముఖ ప్రజ్ఞాశాలి 'నండూరి'

21 వ వర్ధంతి సందర్భంగా సిఐటియు నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

సిఐటియు ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నండూరి ప్రసాదరావు 21 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబి రాణి, జిల్లా ఉపాధ్యక్షులు కె. సత్తిరాజు నండూరి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జీ మాట్లాడుతూ ముఖాసా జమీందారి కుటుంబంలో జన్మించినా చివరివరకు కష్టజీవుల పక్షాన నిలబడిన త్యాగమూర్తి నండూరి ప్రసాదరావు అని, కమ్యూనిస్టు ఉద్యమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తొలి పూర్తికాల కార్యకర్తగా ముందుకు వచ్చారని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో, వ్యవసాయ కార్మిక ఉద్యమంలో జాతీయ స్థాయిలో కూడా పని చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడుగా, శాసనమండలి సభ్యుడుగా ప్రజావాణి వినిపించారన్నారు. కె. సత్తిరాజు, పలివెల వీరబాబు మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితో నేటితరం కార్మికవర్గం మరిన్ని పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలక వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, భారతి, షేక్ పద్మ వెంకటలక్ష్మి రాణి పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

- సదస్సులో ఐసిడిఎస్ పీడీ ప్రవీణ

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళా చట్టాలపై మహిళలు పూర్తి అవగాహనతో ఉండాల్సిన అవసరంఉందని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె. ప్రవీణ, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సాధికార కేంద్రం సామర్లకోట టిటిడిసి శిక్షణ కేంద్రంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నిషేధం, పరిహారం అనే అంశంపై మంగళవారం పిడి ప్రవీణ అధ్యక్షతన అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయశ్రీ రెడ్డి, ఎంపిపి బొబ్బరాడ సత్తి బాబు, సాస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ యాళ్ల పద్మలత పాల్గొన్నారు. మహిళల రక్షణకు దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లను సక్రమమైన పద్ధతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 25న ప్రారంభమైన అవగాహన కార్యక్రమాలు డిసెంబర్ 10వ తేదీ వరకు పక్షోత్సవాలుగా కొనసాగిస్తున్నట్లు పీడీ ప్రవీణ చెప్పారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళా చట్టాలను, సెక్షన్లను వివరించి, మహిళా అధికారులకు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, వైస్ చైర్మన్ గోకిన సునెత్రా దేవి, వేట్లపాలెమ్ సర్పంచ్ సీహెచ్ వెంకటలక్ష్మి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జంగం సంతోష కుమారి, సిడిపీఒలు ఉషా, పద్మావతి, ప్రభుత్వ శాఖల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- పిడిఎఫ్ ఎంఎల్సి షేక్ బాబ్జి

- జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ 5 వ మహా సభ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అలుపెరగని పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కాకినాడ జిల్లా 5వ మహాసభలు కాకినాడ కచేరిపేట టీచర్ల హోమ్‌లో ఉత్సాహంగా జరిగాయి. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి పతాకావిష్కరణ చేసి మహాసభలను ప్రారం భించారు. నర్ల ఈశ్వరి, ఎం.భారతి, ఎం.లక్ష్మీ అధ్యక్షతన నండూరి ప్రసాదరవు చిత్రపటానికి పులమాలవేసి ప్రతినిధుల సభను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ ప్రారంభించారు. సంఘ ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జి మాట్లాడుతూ అతడి కంటే ఘనుడు ఆచంట మల్లన్న సామెతను గుర్తు చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హొదాలో ఆశాల సమస్యలు పరిష్కరిస్తానని అధికారంలోకి రాగానే ఆశాలపై వైసిపి నాయకులు రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వారిని తొలగించే ప్రయత్నాన్ని సంఘం పోరాటాల ద్వారా అడ్డుకున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకా లను నిరాకరిస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు నిర్ణయించే పీఆర్‌సిలో ఆఖరి స్కేలు వేతనం రూ. 26 వేలు ఇవ్వలేమని రెండు నాల్కల ధోరణిని వ్యతిరేకిస్తూ రాబోయే ఎన్నికల్లో జగన్‌కి బుద్ధి చెప్పాలని ఆయన ఆశలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ,వైసీపీ, జనసేనలకు ఓటువేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని 'బి' అంటే బాబు అని, 'జె' అంటే జగన్ అని, 'పి' అంటే పవన్ అని సాబ్జి ఎద్దేవా చేశారు. పార్లమెంటులో కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా మోడిషా చట్టాలు చేస్తుంటే, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీక రిసుల్తంటే రాష్ట్ర అధికార, ప్రతిపక్ష ఎంపీలు మద్దతు తెలిపిన వైనాన్ని తప్పు బట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సైతం ప్రజలపై భారాలు వేసే చట్టాలను అమలు చేయడానికి వెనుకడుతుంటే, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొట్టమొదట అమలుచేస్తూ మోడీ వదిలిన చెప్పుల్లో కాళ్ళుపెట్టి పాలిస్తూ రాష్ట్రప్రజల ఆత్మాభిమానాన్ని కేంద్రానికి తాకట్టు పెడుతున్నారన్నారు. కార్మిక వర్గం రాజకీయ శక్తిగా ఎదగాలని, ఆర్థిక ప్రయోజనాలతోపాటు, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం అన్ని కార్మిక సంఘాలతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. బేబీ రాణి మాట్లాడుతూ హక్కుల కోసం పోరాటాలే శరణ్యం అన్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరిపై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పని ఒత్తిడి, రాజకీయ వేధింపులు నియంత్రించకపోతే మరిన్ని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు. మహిళ లపై అత్యాచారాలు అరికట్టాలని, ఆశా కార్యకర్తలకు ధరలకు అనుగు ణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఆశాలపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, సర్వేల పేరుతో మోపుతున్న పని భారాన్ని తగ్గించాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయలనే పలు తీర్మానాలను మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

మహా సభలో ప్రసంగిస్తున్న పిడిఎఫ్ ఎంఎల్సి షేక్ సాబ్జి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

సెజ్ భూముల సర్వే వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కెఎస్‌ఈజెడ్) భూములకు సంబంధించి సర్వేను వేగవంతం చేసి రైతుల పేరున భూమిని రిజిస్ట్రేషన్ చేయించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కెఎస్ఈజెడ్ భూములు సర్వే, రిజిస్ట్రేషన్ ఇతర అంశాలపై రెవెన్యూ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులతో సమీక్షించారు. కాకినాడ జిల్లాలో ఎస్ఈజెడ్ భూములకు సంబంధించి భూముల సర్వే, రిజిస్ట్రేషన్ పనులను పూర్తిచేసి రైతులకు అప్పగించాలన్నారు. యూ.కొత్తపల్లి మండలాలకు సంబంధించి భూమి డి-నోటిపై చేసినట్టు, యూ. కొత్తపల్లి మండలంలో మొత్తం 392 ఎకరాలకు గాను ఇప్పటివరకు 150 ఎకరాల్లో సర్వే పనులు పూర్తయిందని, 20 ఎకరాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి రైతులకు భూమి అప్పగిం చినట్లు కలెక్టరు తెలిపారు. మిగిలిన భూము లకు సంబంధించి సర్వే, రిజిస్ట్రేషన్ పనులను వేగవంతం చేసి, రైతులకు భూమిని అప్పగించే విధంగా కెఎస్ఈజెడ్, రెవెన్యూ, సర్వే, రోడ్లు, భవనాలు, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికా రులకు సూచించారు. సమావేశంలో ఆర్‌డిఒలు బీవీ రమణ, జె.సీతారామారావు, అరబిందో గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ సీఆర్ఎం నాయుడు, ప్రతినిధులు వి.దుర్గాప్రసాద్, పీవీఎస్. రాజు, జె.భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

2వ ఫేజ్ వేగవంతం చేయాలి

మనబడి, నాడు -నేడు పనులపై కలెక్టర్ సమీక్ష

కాకినాడ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన రెండో దశ మనబడి-నాడు నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో విద్య, సమగ్ర శిక్ష, ఐసీడీఎస్, ఏపీ ఇడబ్ల్యుఐడీసీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎఇఒలతో మన బడి-నాడు నేడు రెండో దశ మరుగుదొడ్లు, తాగునీరు అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయిలో ఎంఇఒలు, పీఆర్, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణ పనులను పూర్తిచేయించాలన్నారు. పనులు పూర్తయిన వాటికి ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలని, నిర్మాణాలు తక్కువ జరుగుతున్న మండలాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పంచాయతీరాజ్, ఏపీ డబ్ల్యు ఐడీసీ, ఆర్‌డబ్ల్యుఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఎం.శ్రీనివాసు, కె.లక్ష్మణరెడ్డి, ఎం.శ్రీనివాస్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఎంఇఒలు పాల్గొన్నారు.

పట్టాభి గేటు వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రమాదాలను దాచిపెడుతున్న 'పట్టాభి' యాజమాన్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలు తిమ్మాపురం రోడ్డులోని పట్టాభి ఆగ్రో ఫుడ్స్ పరిశ్రమలో జరిగే ప్రమాదాలను దాచిపెడుతూ యాజమాన్యం కార్మికులను మోసం చేస్తోందని సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్ ఆరోపించారు. పట్టాభి ఆగ్రో ఫుడ్స్ పరిశ్రమలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన ఆందోళనలో భాగంగా మంగళవారం నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులకు కూడా తెలియజేయడం లేదన్నారు. కార్యక్రమంలో డి.కృష్ణ, దేవాబత్తుల రమేష్ బాబు, బేదంపూడి పెదబాబు, బాలరాజు, కొమ్ము వరప్రసాద్, కందా శివ, పెంకే శ్రీను, జాన్, యోహాన్, బారంగి తేజ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు న్యాయం జరిగే వరకూ దశల వారి పోరాటాలు నిర్వహించాలని దానికి సిపిఐ అండగా ఉంటుందని సిపిఐ కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. మంగళవారం కాకినాడ ధర్నా చౌక్ వద్ద అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల 30 గంటల దీక్షకు సిపిఐ కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు జిల్లా కార్యదర్శి కెబి కొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ వెళ్లి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు సువార్త పాల్, అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొమ్మిటి రాంబాబు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లోవరత్నం పాల్గొన్నారు.

అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా

ప్రజాశక్తి - కాకినాడ

గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టినట్లు కాకినాడ ఆర్‌డిఒ బీవీ రమణ తెలిపారు. మంగళవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డిఒ బివి.రమణ వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, పోలీస్, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోను న్నట్లు స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన మొత్తం 101 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో 10 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. గత ఏప్రిల్ నెల నుంచి నవంబరు నెల వరకు 31 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 220 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆర్‌డిఒ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలోనూ పీసీ, పీఎన్డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను ప్రదర్శించాలని ఆయన సూచించారు. 2023, జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం పురస్క రించుకుని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన, పెయింటింగ్, పోస్టర్ తయారీ తదితర అంశాలపై పోటీలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ రమణ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఐవో డా. కె.అంజిబాబు, డా.నూరిష బేగం, ఎన్‌జీవో ప్రతినిధులు యు.దుర్గా ప్రసాద్, కె.సింహాద్రి, కాకినాడ డివిజన్ సీడీపివోలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రమణ

రెండో రోజు నిరసన తెలుపుతున్న బేవరేజ్ హమాలీలు, సంఘ నాయకులు

హమాలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

బేవరేజెస్ హమాలీలకు ఉద్యోగ భద్రత కల్పించి ఎగుమతి కూలి రేట్లు వెంటనే పెంచాలని కోరుతూ రెండోవరోజు మంగళవారం స్థానిక ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి నారపాటి వీరా అప్పారావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విప్పర్తి కొండలరావు సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీని వాసులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి డిపోలలో ఎగుమతి దిగుమతి పనులు చేస్తూ రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుల భాగమైన బేవరేజ్ హమాలీలకు మాత్రం 2021 నుండి ఎగుమతి కూలి రేట్లు పెంచి ఇచ్చే విషయంలో సిగ్మా కంపెనీ యాజమాన్యం ఎపి.బి.సి.ఎల్ అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 2021నుండి సిగ్మా యాజమాన్యం ఎగుమతి కూలీ రేట్లు పెంచి ఇవ్వాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో సమ్మె చేపడతామని హెచ్చరించారు. ప్రధానంగా డిపోలు వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వానికి ఆదాయం అధికంగా సమకూర్చే వనరుగా ఉన్న బేవరేజెస్ హమాలీలకు మాత్రం కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం దారుణమని అన్నారు తక్షణం ఉన్నత అధికారులు స్పందించి స్థానిక డిపోలు దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని హమాలీల న్యాయమైన డిమాండ్లను తీర్చాలన్నారు. కార్యక్రమానికి సామర్లకోట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రకతి ఈశ్వరరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బుర్రె ఆదినారాయణ, పప్పల సత్తిబాబు, వెన్నెల గోవిందు నాలం తిరుమలరావు ,నక్క ఈశ్వరరావు, ఏ అర్జున్, బుర్రె శ్రీనివాస్, వీర అర్జున్ పాల్గొన్నారు.

రాప్తాడు సంఘటనపై ఫిర్యాదు

ప్రజాశక్తి - పెదపూడి

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ కార్యదర్శి లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన నేతలపై తగు చర్యలు చేపట్టాలని రాప్తాడు సంఘటనపై టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం పెదపూడి స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదుపత్రం అందజేశారు. ఆయనతో మండల శాఖ అధ్యక్షులు జుత్తుక కృష్ణ, పుట్ట గంగాధర్ చౌదరి, ఎస్.నాగేశ్వరరావు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిధిలోని ఈ నెల 30నయ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా స్టేషన్‌సెంటర్, గోలివారి వీధి, సంపంగి తోట, నిమ్మతోట, పల్లం దొడ్డి, మటన్ సెంటర్, సత్యనారా యణపురం, ప్రెసిడెంట్ గారి వీధి, గంటవారి వీధి, పాపా రాయుడు బొమ్మ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఇ జి.ప్రసాద్ తెలిపారు.

కార్టూ'నిజం'

కార్పొరేట్ సంస్థలకి కొమ్ముగాసి... లబ్ధి చేకూర్చితే ధనిక పార్టీ కాక మరేమవుతుందీ..!

ప్రజా సమస్యలకు న్యాయం చేసేవాడే నాయకుడు

ప్రజాశక్తి కిర్లంపూడి (జగ్గంపేట)

ప్రజల సమస్యలను తెలుసుకుని పార్టీ బేధాలు లేకుండా సమర్థవంతంగా న్యాయం చేసేవాడే నిజమైన నాయకుడని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతులు చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండల సమావేశంలో ఆయన మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజా సమస్యలపై ప్రసంగించారు. మండల గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. దాంట్లో భాగంగానే కిర్లంపూడి సొసైటీకి సంబంధించి రైతులను బాకీలు వసూలు చేయడంలో ఒత్తిడి చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చినట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో రైతుల యొక్క సమస్యలను తెలియజేసి క్రమంగా బాకీలను చెల్లించే విధంగా మాట్లాడినట్టు తెలిపారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సరైన రీతులో సర్పంచులు, ఎంపీటీసీలు పాటుపడాలన్నారు. సమావేశంలో ఎంపీపీ తోట రవి, సహకార సంఘ అధ్యక్షుడు ఏలేటి బాబి, తోట గాంధీ, వైసీపీ సీనియర్ నాయకులు దోమల గంగాధర్, తోట అయ్యన్న వైస్ ఎంపీపీ లక్ష్మణ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా గంగాధర్, సత్యనారాయణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు)అధ్యక్ష, కార్యదర్శులుగా కొండేపూడి గంగాధర్,వడ్డి సత్య నారాయణలు ఎంపికయ్యారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో మంగళవారం గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక మండల మహాసభలో నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవా ధ్యక్షులుగా గడిగట్ల సత్తిబాబు, ఉపాధ్యక్షులుగా మాగాపు నాగు, వామిశెట్టి స్వామి, నీలం శ్రీను, సహాయ కార్య దర్శులుగా గూనూరి వెంకటరమణ, మేడిశెట్టి ధర్మరాజు, గడపా వీరబాబు, మరో 10 మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, సత్యనారాయణలు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డ్ నిధులు రూ.2,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించిందన్నారు. ఇప్పటికే చేతినిండా పని లేక భవన నిర్మాణ కార్మికులు అవస్థలు పడుతున్నందున సంక్షేమ బోర్డు ద్వారా మరిన్ని సహాయ సహకారాలు అందించవలసిన ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయటం అన్యాయ మన్నారు. ఈ మహాసభలో సిఐటియు నాయకులు డి క్రాంతి కుమార్, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్, సత్యనారాయణ

లెక్క లేకుండా ప్రవర్తిస్తున్నారు..

- పెద్దాపురం మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్ల మండిపాటు

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిలర్ల మాటను పెడచెవిని పెడుతూ అధికారులు ప్రవర్తి స్తున్నారని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలలో మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, ఆరేళ్ల వీర రాఘవ, పప్పల దుర్గారావు,విజ్జపు రాజశేఖర్‌లు సమస్యలపై అధికారులను నిలదీశారు. పెద్దాపురం పట్టణ పరిధిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంబంధించి గతంలో కౌన్సిల్ ఎజెండాలో పెట్టిన అంశాన్ని ప్రజా సంక్షేమం దృష్ట్యా కౌన్సిలర్లు వ్యతిరేకించార న్నారు. మళ్లీ ఈరోజు ఎజెండాలో రాజమండ్రి రోడ్డులో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, జగ్గంపేట రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెట్రోల్ బంకుల ఏర్పాటు కు ఎజెండాలోని 2,3 అంశాలుగా పెట్టడం, కౌన్సిల్ అభిప్రాయంపై అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంద న్నారు. ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ఈ పెట్రోల్ బంకులు అక్కడ పెట్టడానికి వీలు లేదని వ్యతిరేకిస్తున్నా మన్నారు. అజెండాలోని ఈ రెండు అంశాలను కౌన్సిల్ ఆమోదించలేదు.

అలాగే పాండవుల మెట్ట పై రూ.3 కోట్లు మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నిధులతో నిర్మించిన శతాబ్ది పార్కు గత మున్సిపల్ కౌన్సిల్ హయాంలో గుడాకు అప్పగించా రన్నారు. ప్రస్తుతం ఈ పార్కునిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందున దీనిని మున్సిపాలిటీ తిరిగి తీసుకోవాలని కౌన్సిలర్లు సత్య భాస్కరరావు,వీర రాఘవులు విజ్ఞప్తి చేశారు. సాధారణ, అత్యవసర అజెండాల్లోని 28 అంశాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంబంధించిన రెండు అంశాలు మినహా మిగిలిన 26 అంశాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర, మున్సిపల్ డిఇ ఇ.ఆదినారాయణ రావు, శానిటరీ ఇన్‌సెక్టర్ దావీదు రాజు, టిపిఒ ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల పరిధిలోని క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి మంచి పేరు తీసుకురావాలని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పిలుపు నిచ్చారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న క్రీడలలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. క్రీడాకారులలో క్రికెట్ నుండి 13 మంది, కబడ్డీ పురుషులు 12 మంది, కబడ్డీ మహిళలు 12 మంది, వాలీబాల్ పురుషులు 12 మందిని ఎంపిక చేశారు. ఈక్రీడాకారులు డిసెంబర్‌లో జరుగున్నన్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జగ్గంపేట, కిర్లంపూడి ఎంపిపిలు అత్తులూరి నాగేశ్వరరావు, తోట రవి, వైస్ ఎంపిపి జనపరెడ్డి హిమ శైలు బాబు, జగ్గంపేట వైస్ సర్పంచ్ బండారు రాజా, తోట గాంధీ, దోమల గంగాధర్, జె.కొత్తూరు సర్పంచ్ నాగిరెడ్డి నాగేశ్వరరావు ఎంఎల్ఎ వెంట ఉన్నారు.

క్రీడాకారులతో క్రికెట్ ఆడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు

రోడ్లపై 22 పశువులు ఎస్‌పిసిఎకు తరలింపు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పశువులను ఇష్టానుసారం రోడ్లపై వదిలితే ఉపేక్షించేది లేదని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు హెచ్చరించారు. రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను నియంత్రించేందుకు మంగళవారం ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో ఎడిసి పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ పర్యవేక్షణలో శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు రోడ్లపై తిరిగే 22 పశువులను ఒకటో సర్కిల్ పరిధిలోని రెండో డివిజన్లో జంతు హింసా నివారణ సంఘ ప్రదేశానికి తరలించారు. నగర పరిధిలో పశువులను పెంచేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పశువుల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ విషయంలో పశువుల యజ మానులు సహకరించాలని, నగరపాలక సంస్థ ఆదేశాలకు భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆయన వెంట సానిటరీ సూపర్వైజర్ రాంబాబు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

నేటి నుంచి అండర్ వాటర్ ఎక్వేరియం ఎక్స్‌పో

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరంలోని మెక్లారిన్ పాఠశాలలో ఈనెల 30వ తేదీ నుంచి సుమారు రెండు నెలల పాటు కాకినాడ అండర్ వాటర్ టన్నెల్ అక్వేరియం ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు ప్రొప్రైటర్ ఎం.రాజారెడ్డి తెలిపారు. ఈ అక్వేరియంలో వివిధ దేశాలకు చెందిన చేపలను ఏర్పాటు చేసినటు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరిం చారు. ఈ వాటర్ టన్నుల్లో సుమారు ఆరు లక్షల ఖరీదు చేసే అరపైమా, అలిగేటర్, ఫిష్ స్టార్ ఫిష్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. షాపింగ్స్, థ్రిల్లింగ్ రైడ్స్, స్నో వరల్డ్, ఫుడ్ కోర్ట్, కిడ్స్ జోన్ వంటివి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు రాజారెడ్డి చెప్పారు. కాకినాడతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ అక్వేరియం ఎక్స్‌పోను ఆదరించాలని కోరారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ రోకళ్ళ సత్యనారాయణ ఉన్నారు.

అండర్ వాటర్ టన్నెల్ అక్వేరియం

దోపిడీ పాలనపై ఉద్యమించాలి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

దోపిడీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి అని వీరాంజనేయులు అన్నారు. అమర వీరుల సంస్మరణ మాసోత్సవాలలో భాగంగా కొత్తపల్లి, ఎస్సీ పేటలో ఎపి రైతుకూలీ సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించి, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. ఏ.పీ.ఆర్ .సి.ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజ నేయులు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఏపి ఎన్‌జిఒ అభినందనలు

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో కాకినాడ జిల్లా అత్యుత్తమ ప్రతిభ సాధించి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరి చందన్ నుంచి బంగారు పతకాన్ని అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను ఏపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి చిత్ర పటంతో అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను కలిసిన వారిలో ఏపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్‌రావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సరెళ్ల చంద్ర రావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి యండమూరి పద్మ మీనాక్షి, కాకినాడ సిటీ అధ్యక్షుడు షేక్ అజీజ్, కార్యదర్శి ఏ సత్తిరాజు, ఆర్ అండ్ బి ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎన్‌వి నాగేశ్వరరావు, అమలాపురం జేఏసీ నాయకులు పితాని త్రినాధరావు, ఎన్‌వి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టర్ ను అభినందిస్తున్న ఏపి ఎన్‌జిఒ నాయకులు

స్వచ్ఛమైన నీటితోనే ఆరోగ్య పరిరక్షణ

ప్రజాశక్తి – పెద్దాపురం

ప్రజలు స్వచ్ఛమైన నీటిని తాగడం ద్వారానే ప్రజారోగ్యం బాగుపడుతుందని ఆలెప్ (ఏపిఎలెప్) సంస్థ కోఆర్డినేటర్లు చక్రవర్తి, డేనియల్ అన్నారు. మంగళవారం పెద్దాపురం మండలం కట్టమూరు పంచాయతీ కార్యాలయం వద్ద జల జీవన్ మిషన్‌లో భాగంగా సర్పంచ్ దిమ్మల పుష్పలత్యం అధ్యక్షతన స్వచ్ఛమైన తాగునీటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షపు నీటిని భూగర్భంలో నిక్షిప్తం చేసి వాటిని పరిరక్షించాలన్నారు. తాగునీటి సంరక్షణపై అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛమైన తాగు నీటిపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

6వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-కరప

విగ్రహం వద్ద ధర్మకర్త చిక్కాల దొరబాబు ఎంఎల్‌సి కన్నబాబు

మండలంలోని కరప, గొర్రిపూడి, వేళంగి వివిధ గ్రామాల్లో షష్టి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రూరల్ ఎంఎల్‌సి కురసాల కన్నబాబు, ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, జనసేన నాయకుడు పంతం నానాజీ, టిడిపి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు మండలంలోని ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెనుగుదురు -కరప రహదారి పక్కన 51 అడుగుల సుబ్రమణ్య స్వామి విగ్రహం ఏర్పాటు ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు తమ్ముడు కుమారుడైన చిక్కాల దొరబాబు సొంత స్థలం కేటాయించారు. ఈ సందర్భంగా ఆరు వేల మందికి అన్నదానం నిర్వహించారు. జిల్లాలో గొర్రిపూడి షష్టి మహోత్సవాలు ప్రత్యేకత ఉంది బాణసంచా పోటీ కార్యక్రమం చూసేందుకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి భారీగా తరలి వచ్చారు. వేలాదిగా పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు చికాల సుబ్బారావు, చికాల అప్పల రాజు గండి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి యాద సుబ్బారావు ఎంపిపి పేంకే శ్రీలక్ష్మి, రెడ్డిపల్లి వరరమేష్, నక్కా సత్తిబాబు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి – పెద్దాపురం

చట్టాలపై విద్యార్థులకు వివరిస్తున్న న్యాయవాది

పెద్దాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై.బెన్నయ్య నాయుడు ఆదేశాల మేరకు నల్సా గైడ్లైన్స్ లో భాగంగా ఈ నెల 26 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సుధా కాలనీలోని ఆదిత్య స్కూల్‌లో చట్టాలపై న్యాయ వాదులు అత్తిలి ప్రభూజి, సకురు దుర్గారావు విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ అరుణ కాంతి, పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, కెవివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు పిబి.దేవం విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

2022-23 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పోటీ పరీక్షలో సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం ఎంపిపి పాఠశాలకు చెందిన విద్యార్థి అంకి చైతన్య సంపత్ కుమార్ ఎంపికైనట్లు ఎంఇఒ వై శివరామకృష్ణయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి చైతన్య సంపత్ కుమార్‌ను ఎంఇఒ వై శివరామకృష్ణయ్య, గ్రామ సర్పంచ్ నీలపాల సత్య నారాయణ, ఎంపీటీసీ మలకల సూర్యారావు (సూరిబాబు), డాక్టర్ వైవిబి ప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

చైతన్య సంపత్ కుమార్

విశ్రాంత భవనం ఆధునికీకరణ

ప్రజాశక్తి – తాళ్లరేవు

పలువురు పాదచారులు, బాట సారులు, ప్రయాణికులు విశ్రాంతి పొందేందుకు నిర్మించిన విశ్రాంతి భవనానికి ఆధునికీకరణ పనులు చేపట్టారు. తాళ్లరేవు మండలం పోలే కుర్రు పి.మల్లవరం సెంటర్ సుంక ట్రేవులో స్థల దాత శ్రీ ధూళిపూడి నమ్మయ్య జ్ఞాపకార్థం గొల్ల బాబు నిర్మించిన విశ్రాంతి భవనాన్ని విళ్ల కష్ణవేణి ఆధునికీకరించారు. ఈ భవనంలో పలువురు విశ్రాంతి తీసు కోవడం ఆనందంగా ఉందని కృష్ణవేణి అన్నారు. కార్యక్రమంలో గోనెమడతల తల్లి, విళ్ల వెంకన్నబాబు దంపతులు, ధూళిపూడి శ్రీనివాసు, ఉంగారాల వెంకటేశ్వరరావు, వనిమిశెట్టి రాజ, విల్ల వెంకటేశ్వరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

బాధిత కుటుంబాలకు వర్మ పరామర్శ

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బాధిత కుటుంబాలను టిడిపి అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం కొండవరంలో ఆయన పర్యటించి జోగురాజుపేటకు చెందిన పులగల ఏసుబాబును, వాసంశెట్టి అప్పన్న, ఎంద్ర వెంకటరమణ ఆరోగ్య పరిస్థితి బాగోకపోవడంతో వారిని పరామర్శించి ఒక్కొక్కరికి రూ.ఐదు వేల చొప్పున అందజేశారు. అందించారు. ఆయనవెంట కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, గాది రాజబాబు, వేమగిరి రాంబాబు, రాయుడు సత్య వేణి పాల్గొన్నారు.

గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో రిలయన్స్ సిఎస్ఆర్ ప్రతినిధులు

రిలయన్స్‌కు రెడ్ క్రాస్ బంగారు పతకం

ప్రజాశక్తి – కాకినాడ

చమురు ఉత్పత్తి సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీకి రెడ్ క్రాస్ బంగారు పతకం లభించింది. 2021-22లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేపట్టిన పలు సేవకార్యక్రమాలు, రెడ్ క్రాస్ జిల్లా యూనిట్ కు అందించిన సహకారం గుర్తించిన రెడ్ క్రాస్ సొసైటీ ఆ సంస్థకు పతకం అందించింది. విజయవాడలోని రాజ్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నుండి రిలయన్స్ సీఎస్సార్ ప్రతినిధి పోతాప్రగడ సుబ్రహ్మణ్యం పతాకాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యంను పలువురు అభినందించారు.

3 నుంచి విశ్వకర్మ పాదయాత్ర

జిల్లా విశ్వకర్మ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల రామకృష్ణ

ప్రజాశక్తి – గండేపల్లి

సంఘ సభ్యులు ఆహ్వానిస్తున్న రామకృష్ణ

కాకినాడలో డిసెంబర్ 3వ తేదీన ఉదయం ప్రారంభమయ్యే విశ్వ బ్రాహ్మణ పాదయాత్రను విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా విశ్వకర్మ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల రామకృష్ణ పిలుపు నిచ్చారు. మంగళవారం గండేపల్లి మండల విశ్వ మండల బ్రాహ్మణ సంఘ సభ్యులను పాదయాత్రకు ఆహ్వానిస్తూ సంఘ సభ్యుడు తణుకు చిన్నయ్య, వీరమల్ల బ్రహ్మానందంలను ఆయన సన్మానం చేసి పాదయాత్రకు ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి ఉపాధి లేకుండా ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేట్ సంస్థలు వచ్చి పొట్ట కొడుతున్నారన్నారు. విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం వచ్చేనెల 3న కాకినాడ నుంచి అన్నవరం దేవాలయం వరకు రెండు రోజులపాటు జరిగే పాదయాత్రను విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాండ నదిపై తాత్కాలికంగా రైతులు వేస్తున్న వంతెనను పరిశీలిస్తున్న ఎంపిపి శ్రీనివాస్

తాండవపై వంతెన నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి – కోటనందూరు

తాండవ నదిపై బొద్దవరం గ్రామ సమీపంలో రైతులు శ్రమదానంతో చేపట్టిన తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను ఎంపిపి లగుడు శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో సుమారు 4,500 మందికి పైగా రైతులు 5800 ఎకరాలలో కాయగూరలు, వరి, మినుములు అరటి పంటలను సాగు చేస్తారు. పంటలను మార్కెట్‌కు తరలించడానికి తాండవ నది అడ్డంగా ఉండడం వల్ల సరుకులు తరలించడానికి రైతులు సుమారు 9 కిలో మీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల స్థితినిస్థానిక సర్పంచ్ వాగి అప్పలనాయుడు ఎంపిపి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. బొద్దవరంలో రైతులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా ఎంపీపీ లగుడు శ్రీనివాస్ పరిశీలించి, మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు జిగతల కోట సత్తిబాబు ఎంపిటిసి రెడ్డి స్వామి నాయుడు, దొడ్డ బాబ్జి పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి – తాళ్లరేవు

ప్రమాద సమయంలో ప్రథమ చికిత్సతో ప్రాణం నిలబెట్టవచ్చని అపోలో హాస్పిటల్ వైద్యులు రాజేష్ తెలిపారు. కోరంగి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం బిలియన్ హార్ట్స్ బీటింగ్ సంస్థ బేసిక్ లైఫ్ సపోర్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంఘటన స్థలంలో వెంటనే బాధితులకు అందించాల్సిన ప్రథమ చికిత్స, తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హాజరైన విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భవాని, కళాశాల సెక్రటరీ పి. కనకరాజు , డైరెక్టర్ చిట్టూరి కల్కిమూర్తి, ఇతర ఉపాధ్యాయులు, ఏ.వో. మాల పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

టిడిపి నూతనంగా ప్రారంభిస్తున్న ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మంగళవారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్య అతిథిగా హాజరై వారి స్వగృహంలో ఈ పోస్టర్లు ఆవిష్కరించారు. ఆనందరావు మాట్లాడుతు ఈ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు అందరూ బాధ్యతగా నిర్వహించాలన్నారు. జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి అల్లాడ సోంబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికారప్రతినిధి కర్రీ రామస్వామి,జిల్లా తెలుగుమహిళా అధ్యక్షులు పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకరావు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** వైసిపి అరాచక పాలనకు ముగింపు పలకాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సత్యానందరావు అన్నారు. మంగళవారం ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఇంటి వద్ద1 క్లస్టర్ పరిధిలో క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్‌కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు సమావేశం లో ఆయన మాట్లాడారు. టిడిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వైసిపి నాయకులు చెప్పిన అసత్యాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో క్లష్టర్ ఇంచార్జి ముదునూరివెంకటరాజు, ముళ్ళపూడి భాస్కర్‌రావు, బండారు సంజీవ్, సర్పంచులుమెర్ల శ్రీరామచంద్రమూర్తి, జే. హరిబాబు, పార్టీ నేతలుపాల్గొన్నారు. **ఆలమూరు** టిడిపి నాయకులు పార్టీ తరపున చేపట్టనున్న కార్యక్రమాల్లో పాల్గొన్నాని నియోజకవర్గ యువ నాయకుడు బండారు సంజీవ్ అన్నారు. చొప్పెల్లలో మండల పార్టీ అధ్యక్షుడు మెర్ల గోపాల స్వామి అధ్యక్షతన ఆయన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. సంజీవ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో వచ్చిన తప్పులపై మార్పులకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

అధికారుల అత్యుత్సాహం వల్లే సస్పెన్షన్లు

- పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి

ప్రజాశక్తి-కరప

కరప హైస్కూల్లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జి

జిల్లాలో ఉపాధ్యాయులపై సస్పెండ్ చర్యలు అధికారుల అత్యుత్సాహంతో ఇటీవల ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయుల ఎంఎల్‌సి షేక్ సాబ్జి ఆరోపించారు. మంగళ వారం ఆయన కరప జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. ఇటీవల విద్యార్థికి కొట్టారన్న అభియోగంపై సస్పెండ్ అయిన తెలుగు టీచర్‌ను సంఘటన పై వివరాలు తెలుసుకునేందుకు హెచ్ఎం లీలా మనోహర్ కలిసి వివరణ కోరారు. దీనిపై హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులు ఎవరు ఫిర్యాదు చేయలేదని విద్యార్థి మర్నాడే పాఠశాలకు వచ్చి ఆడుకున్నాడని తమ ఉపాధ్యాయుడిని అకారణంగా సస్పెండ్ చేశారని వివరించారు. ఆ ఉపాధ్యాయుడు లేకపోవడంతో ఆ సబ్జెక్టులో విద్యార్థులు వెనకబడిపోతు న్నారన్నారు. వెంటనే ఆయన్ని విధుల్లోకి తీసుకునే ఏర్పాట్లు చేయాలని కోరారు. తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సంఘటన జరిగినప్పుడు నుండి విద్యార్థులు తప్పుచేసిన చదవకపోయినా భయం చెప్పేందుకు తాము భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈ సంఘటన పైన జిల్లా కలెక్టర్ తో చర్చిస్తానని రెండు రోజుల్లో సస్పెన్షన్ ఎత్తివేస్తామని, లేని పక్షంలో తానే స్వయంగా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడతానని తెలియజేశారు. ఆయన వెంట యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర్ వర్మ, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి టి చక్రవర్తి మండల గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి టి.శ్రీరామ్ పి.రాజబాబు, ఇతర మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

27 చోరీ కేసుల్లో 15 మంది అరెస్ట్

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

చోరీ సొత్తును పరిశీలిస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు

కాకినాడ జిల్లా నాలుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకినాడ వన్ టౌన్, ఇంద్రపాలెం, పిఠాపురం టౌన్, తుని టౌన్ పోలీస్ పరిధిలో 27 చోరీ కేసుల్లో 15 మందిని అరెస్ట్ చేసి సుమారు రూ.32,53,000 విలువ గల 237 గ్రాముల బంగారు ఆభరణాలు, 321 గ్రాముల వెండి ఆభరణాలు, 32 సెల్ ఫోన్లు, 22 మోటార్ సైకిళ్లు, రూ.4,77,500 సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరిని అరెస్టు రూ.12 లక్షల 59 వేలు విలువైన బంగారు ఆభరణాలు, నగదు, మరొకరిని అరెస్టు చేసి అతను వద్ద నుండి రూ.25 వేల విలువైన వెండి, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నారన్నారు.
ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటిలో చోరీ చేసిన నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ. లక్షా 25 వేల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పిఠాపురం సర్కిల్ పరిధిలో మోటార్ సైకిళ్లు దొంగలించే ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు రూ.10 లక్షల 64 వేల విలువ గల 22 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేకున్నామన్నారు. తుని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి ఒక సెల్ ఫోన్ షాప్ తాళాలు పగులగొట్టి సెల్ ఫోన్లు చోరీ చేసిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. ఆరు లక్షల విలువైన 31 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీటితో పాటు తుని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కేసులో ఒక వ్యక్తి బ్యాగ్ నుండి నగదు చోరీ చేసిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్‌చేసి వారి వద్ద నుండి రూ. లక్షా 80 వేలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. డిజిపి దిశానిర్దేశాల మేరకు, కాకినాడ జిల్లా అడి షనల్ ఎస్‌పి(అడ్మిన్) పి.శ్రీనివాస్ నేతత్వంలో, డి.ఎస్.పి.లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు, సిబ్బంది నేరస్తుల కదలికలపై నిఘా పెట్టారన్నారు. చాకచక్యంగా ఈ నేరస్థులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కాకినాడ వన్ టౌన్ స్టేషన్ పరిధి మల్లిపూడి వారి వీధిలో ఈ నెల 29న ఇంటి యజమాని ఇంటికి తాళం వేసి, ఊరు వెళ్లిన సమయములో రాత్రి ఇంటి తాళం పగుల గొట్టి ఇంటిలోనికి ప్రవేశించి, బంగారు వస్తువులు, నగదు చోరీ కేసులో ఈ కేసులో ఓలేటి శ్రీలక్ష్మి, ఆమె భర్త అయిన ఓలేటి వీరబాబులను అరెస్ట్ చేసి, వారి నుండి సుమారు 181 గ్రాముల బంగారం, సుమారు 201 గ్రాముల వెండి వస్తువులు, రూ.4,32,500 నగదును మొత్తం విలువ 12.59 వేలు స్వాధీనము చేసుకున్న మన్నారు. ఈ కేసులను చేధించిన కాకినాడ, పెద్దాపురం, సి.సి.ఎస్. డి.ఎస్.పి. లను, కాకినాడ 1 టౌన్, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని టౌన్ సి.ఐ.లను, ఎస్.ఐ.లను, సిబ్బందిని జిల్లా ఎస్‌పి అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌పితో పాటు, జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) పి.శ్రీనివాస్, అడిషనల్ (రిజర్వ్) బి. సత్యనారాయణ, ఎస్.బి. డి.ఎస్.పి.యం.అంబికా ప్రసాద్, కాకినాడ డిఎస్‌పి పి. మురళీ కష్ణారెడ్డి, పెద్దాపురం డిఎస్‌పి ఎస్.మురళీ మోహన్, సిసిఎస్ డిఎస్‌పి ఎస్. రాంబాబు, కాకినాడ వన్ టౌన్ సిఐ వి.కష్ణ, పిఠాపురం సి.ఐ. శ్రీనివాస్, కాకినాడ రూరల్ సిఐ కె.శ్రీనివాస్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులకు పెయ్యదూడల ఉత్పత్తి పథకం

పశుసంవర్ధకశాఖ ఎడి డాక్టర్ తాతయ్య

ప్రజాశక్తి – సామర్లకోట రూరల్

ఎపీ పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు ఎంతో ప్రయోజన కరమైన పెయ్య దూడల ఉత్పత్తి పథకాన్ని పాల ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా సంఘాలు, యన్‌జిఒ, ఇతర రైతు సంఘాలు సద్వినియోగం చేసుకుని తద్వారా గ్రామాల్లో పాల ఉత్పత్తి అభివృద్ధికి తోడ్పడాలని సామర్లకోట పశు సంవర్ధక శాఖ ఎడి డాక్టర్ కె తాతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సామర్లకోట ఏరియా పశువుల ఆసుపత్రిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పెయ్యి దూడల ఉత్పత్తి పథకంలో పాడి గేదెల ఒక్కంటికి పెయ్యి దూడకు రూ. 1350 వ్యయం కాగా అందులో ప్రభుత్వం సబ్సిడీ రూ.850కాగా రైతు రూ.500 చెల్లించాల న్నారు. ఒకవేళ ఇరవై రోజుల్లో మళ్లీ ఎదకు వస్తే రెండవసారి ఉచితంగా ఇంజక్షన్ చేస్తారన్నారు. రెండవ సారి కూడా గర్భం రాకుంటే రూ. 500 తిరిగి రైతు బ్యాంక్ అకౌంట్‌కి జమచేస్తారన్నారు. ఒకవేళ పెయ్యి దూడ కాకుండా పోతు దూడ పుడితే రూ.250 తిరిగి రైతు బ్యాంక్ అకౌంట్‌లో వేస్తారు. అలాగే లంపీ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ కూడా పశువులకు వేస్తున్నా మని ఎడి తాతయ్య వివరించారు. సమావేశంలో పశువైద్యులు డాక్టర్ రవివర్మ పాల్గొన్నారు.

సోమేశ్వరంలో ఢీకొన్న లారీ, వ్యాన్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -రాయవరం

సోమేశ్వరం శివారు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెల్ల గ్రామానికి చెందిన వి.సత్యనారాయణ చార్యులు కారు బలబద్రపురం నుంచి చేప పిల్లల లోడుతో అమలాపురం వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. క్షతగాత్రుడిని 108 వాహనంలో స్థానికులు రామచంద్రాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గోదావరిలో దూకిన వ్యక్తిని రక్షించిన మత్స్యకారులు

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రు బ్రిడ్జి పై నుండి మంగళవారం దూకిన వ్యక్తిని స్థానిక మత్స్యకారులు కాపాడారు. రాజోలు మండలం కడలి గ్రామం చెందిన కొండేటి లక్ష్మణరావు సాయంత్రం బ్రిడ్జి పై నుంచి దూకడంతో బోడసకుర్రు గ్రామానికి చెందిన బొమ్మిడి సత్యనారాయణ, అతని కుమారుడు వెంటనే బోటు మీద వెళ్లి ఒడ్డుకు తీసుకొచ్చారు. ప్రాణాపాయం నుంచి బయటపడిన లక్ష్మణరావును కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా లక్ష్మణరావును ప్రాథమిక చికిత్స కొరకు అమలాపురం ఆసుపత్రికి తరలించారు.

లక్ష్మణరావును కాపాడిన మత్స్యకారులు

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తెనదీవిలో దగ్ధమవుతున్న తాటాకిల్లు

గుత్తెనదీవి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రాఘవేంద్రపురం గ్రామానికి సమీపంలో సోమవారం తెల్లవారుజామున జగనన్న కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.4లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది. మల్లాడి కమల తాటాకింటిలో ఉంటూ ప్రభుత్వం ఇచ్చిన గృహాన్ని నిర్మించుకుంటున్నారు. కమల కుమారుడు భవానీ మాల వేసుకొని దీపారాధన చేసి బయటకు వెళ్లారు. ఇంతలో మంటలు వ్యాపించటంతో స్థానికులు మంటలను ఆర్పారు. ఇంటిలో ఉన్న సామగ్రి, దుస్తులు ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి. పక్క నున్న మల్లాడి సత్యవేణి తాటాకు ఇల్లు పాక్షికంగా కాలింది. మంగళవారం అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, సొసైటీ అధ్యక్షులు కశిలింక నరసింహమూర్తి, సర్పంచ్ భర్త లంకలపల్లి మునిరాజు చేరుకున్నారు. ప్రభుత్వ నుంచి సహాయమందించేలా కృషి చేస్తామని తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం జాతీయ రహదారిపై మద్యం షాపు వద్ద మంగళవారం తెల్లవారుజామున డివైడర్ పైకి లారీ దూసుకుపోయింది. ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో పెనుముప్పు తప్పింది. డివైడర్ వద్ద సరైన సిగ్నల్ లేకపోవడం శీతాకాలం వల్ల పొగ మంచుతో కూడి క్లియరెన్స్ లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ప్రమాదాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో మద్యం షాపు ఉండటంవల్ల వినియోగదారులు హైవే రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.A. 112/2022
EPSR 395/2021
O.S. 368/2017

Between:
1. Chappidi Brahmaji
2. Marukurthi Naga Ravi Chandra Sekhar Yadav ...**DHrs**

AND

Bajana Rambabu, S/o. Venkata Rao, Hindu, aged 40 years, Business, D.No. 5-96, Palacherla Sivaru, Sriramapuram Village, Rajanagaram Mandal, East Godavari District ...**JDr**

పై నంబరు దావాలో JDr అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-12-2022 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **దాసరి సంజయ్‌గుప్త**
27-11-22 అడ్వకేటు, రాజమండ్రి

నేరాలు ఘోరాలు

గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తాళ్లరేవు

తాళ్ళరేవు మండలంలో ఈనెల 28వ తేదీన ఇంజరం వంతెనపై వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురైన గాయపడిన వ్యక్తి కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కోరంగి ఎస్.ఐ. పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు కాట్రేనికోన మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన విశ్వనాథపల్లి మహేష్ (31) ఈనెల 28వ తేదీ తెల్లవారు జామున 2:30 గంటల సమయంలో యానాం - ద్రాక్షరామ రహదారిలోని వంతెనపై బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాలు పాలైన మహేష్‌ను స్థానికులు యానం జీ.జీ.హెచ్.కు తరలించారు. మెరుగైన చికిత్స కోసం కాకినాడ జిజిహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్టు ఎస్ఐ తెలిపారు.

గంజాయితో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -కాట్రేనికోన

30 గ్రాముల గంజాయి కలిగిఉన్న కాట్రేనికోన మండలం పల్లంకుర్రుకు చెందిన షేక్ నబీ సాహెబ్ ను కాట్రేనికోన పోలీసులు అరెస్ట్ చేశారు. రాజమహేంద్రవరం బ్లేడ్ బ్యాచ్ తో పరిచయం పెంచుకున్న నబీ సాహెబ్ గంజాయికి అలవాటు పడినట్లు తెలిపారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ టి.శ్రీనివాస్ చెప్పారు.

గర్భిణి మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి -కాట్రేనికోన

ఐ.పోలవరం మండలం కరవాక లంకకు చెందిన నాలుగు నెలల గర్భిణి బొమ్మిడి రామలక్ష్మి(21) గర్భ విచ్ఛిత్తి కారణముగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. కరవాక లంకకు చెందిన వినోద్ కుమార్ కు కాట్రేనికోన మండలం గెద్దనపల్లి శివారు పోరపేటకు చెందిన బండి రామలక్ష్మితో ఏడాదిన్నర క్రితం వివాహం అయింది. పెళ్లి అయిన నాటి నుంచి భర్త వినోద్ కుమార్ అదనపు కట్నం వేధింపులకు గురి చేస్తున్నట్లు మృతురాలి తండ్రి బండి అప్పారావు వాపోయాడు. తమ కుమార్తెను అల్లుడే పొట్టన పెట్టుకున్నాడని బోరున విలపించాడు. నాలుగో నెల గర్భిణీగా ఉన్న కుమార్తె కు గర్భ విచ్ఛిత్తి మాత్రలు వేయడంతో అపస్మారక స్థితికి చేరుకుని మృతి చెందిందన్నారు. మృతికి కారణమైన వినోద్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని మృతురాలి తండ్రి అప్పారావు కాట్రేనికోన పోలిసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 166/2021

Between:
ICICI Bank Limited, Rep. by its Debt Manager and GPA Holder: Sankara Rao Ramisetty, S/o. Narasinga Rao, Hindu, aged 28 years, Rajamahendravaram. -వాది

AND

Bandlamudi Sandeep Raj, S/o. Naga Raju, Hindu, aged 41 years, D.No. 87-1-2/3, SCG Complex, Opposite RTC Complex, Rajamahendravaram. -ప్రతివాది

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-12-2022 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **డి.వి.కృష్ణారావు**
29-11-2022 అడ్వకేటు, రాజమండ్రి

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ. నెం. 90/2022
ఇ.పి. నెం. 16/2015
ఓ.ఎస్. నెం. 214/2014

బిట్వీన్:
షేక్ మస్తాన్ **...పిటిషనరు/డి. హెచ్. ఆర్**
మరియు
కూర్మా శ్రీ పట్టాభి, తండ్రి: వెంకటస్వామి, డోరు నెం. 59-12-4, లిబర్టీ స్కూల్ వీధి, పి అండ్ టి కాలనీ, రాజమండి అర్బన్.
...రెస్పాండెంటు/ జె.డి.ఆర్

ఈ నంబరులో Dhr కి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం Jdr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలం వేయించడం ద్వారా వసూలు ఇప్పించుమని పై నంబరు E.P. దాఖలు చేసి ఉన్నారు. సదరు E.P. లో దక్షిణపు హద్దును అరిగెల నాగేశ్వరరావు గారి తాలూకు భూమి బదులుగా యర్రంశెట్టి సత్యవతి గారి భూమిగా సవరణ చేయుటకు పర్మిషను ఇప్పించుమని దాఖలు చేసిన ఇ.ఎ. నెం. 90/2022 రులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకోనందున కోర్టు వారు పబ్లికేషను ద్వారా నోటీసులు ఆర్డరు వేసినారు. సదరు పిటిషను వాయిదా **ది. 05-12-2022** అయి ఉన్నది. కావున సదరు తేదీన పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పిటిషను పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

శ్రీ ఎన్.వి.కె.శర్మ, అడ్వకేట్
అమలాపురం, సెల్: 9849142007
9849276623